విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 21 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

అసంపూర్తి కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే

పూర్తి సౌకర్యాలు కల్పిస్తానంటూ లబ్ధిదారులకు హామీ

విశాలాంధ్ర–ఉదయగిరి: స్థానిక పట్టణంలోని బండ గాని పల్లి రోడ్డులో ఉన్న అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహ సముదాయాలను స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. 2014, 15 సంవత్సరంలో సుమారు 60 పక్క గృహాలు మంజూరు అయితే కేవలం 15 గృహాలకు మాత్రమే స్లాబులు వేసుకున్నారని విద్యుత్తు తాగునీరు రోడ్లు తదితర సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరైనప్పటికీ ఎవరు పట్టించుకోలేదంటూ లబ్ధిదారులు ఆయనకు వివరించు కున్నారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పన చేపిస్తానని అధికారులు వెంటనే నివేదికలు తయారుచేసి కార్యరూపం దాల్చాలని ఆదేశించారు. ఈయన వెంటస్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరులోని పీర్లచావిడి సెంటర్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను ప్రజలకు అందించారు. అనంతరంఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని,గత 5 ఏళ్లలో కనిపించని మార్పు ఈ వంద రోజుల్లో కనిపిస్తోందన్నారు మంచి ప్రభుత్వం అంటే ప్రజలు ప్రశాంతంగా జీవించడంఅని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రశాంత కొడవలూరును సాధించగలిగామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తన తొలి 5 సంతకాలను ఐదు ముఖ్యమైన అంశాలపై పెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై పెట్టి 16,437 ఉపాధ్యాయ నియామకాలకు పచ్చ జెండా ఊపారన్నారు. గతంలో ఉన్న 3 వేల పింఛనును వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కొనియాడారు. పింఛన్ల పంపిణీలో నాయకులను భాగస్వాములను చేయడం వల్ల స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మార్గం దొరుకుతుం దన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేస్తే చంద్రబాబు ఒకేసారి 100 అన్నా క్యాంటీన్లను రీఓపెన్ చేసి 5 రూపాయలకే పేదలకు కడుపునిండా అన్నం పెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.విజయవాడ వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో తాను

2లో

సర్వజన వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలి :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి వైద్యులు, అధికారులు అందరూ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు.శుక్రవారం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆనం చెంచు సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక వసతులు,ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో బయో మెడికల్ వ్యర్థాల సేకరణకు ప్రైవేట్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నెల్లూరు మున్సిపాలిటీ వారు సేకరించే సాధారణ చెత్తతో ఈ బయో వ్యర్థాలు కలవకుండా చూడాలని,ఎట్టి పరిస్థితుల్లో కూడాబయోవ్యర్థాలుసాధారణ కాలువల్లో వదలకూడదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే ఆస్పత్రిలోని ఎస్టిపి ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కేసుల సంఖ్యను మరింత మెరుగుపరచాలని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిని నూరు శాతానికి పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికిక్లైములుమంజూరయ్యేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రికి మంజూరైన నగదుతోఆస్పత్రిలోఅత్యవసర అవసరాలకు వినియోగిం చాలని సూచించారు. ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్మెంట్ కోసం ఏపీఎంఐడిసి ద్వారా ఎస్టిమేషన్లు తయారుచేసి పంపాలని సూచించారు.ఐసిఐసి బ్యాంక్ వారు సిఎస్ ఆర్నిధుల ద్వారా సమకూర్చిన బ్లడ్

2

23వ తేదీలోగా పంటల నమోదు

ఈ-కేవైసీ చేయించుకోవాలి :జెసి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన వన రైతులందరూ ఈ నెల 23వ తేదీలోగా పంటల నమోదు, ఇకేవైసీ తప్పనిసరిగా చేయించు కోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలియజేశారు. శుక్రవారం ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఖరీఫ్ పంటల నమోదు ఈకెవైసిల నమోదు కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ పంటలకు ఈక్రాప్ నమోదు నూరు శాతం చేయాలనిఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఈకేవైసీ చేయడానికి వ్యవసాయశాఖ అధికారులకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ప్రభుత్వం నుండి రాయితీలు పొందడానికి తప్పనిసరిగా పంట నమోదుఇకెవైసితప్పని సరిగా చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్ అనంతరం సెప్టెంబర్ 19 నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో జాబితా లను ప్రచురించి,గ్రామ సభలు నిర్వహించా లన్నారు. రైతుల నుండి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ గ్రీవెన్స్ రేడ్రెస్సెల్ నిర్వహించాలని ఆయన చెప్పారు. పంటల నమోదు అనంతరం సెప్టెంబర్ 30 తేదీన రైతుసేవా కేంద్రాల్లో జాబితాలు ప్రచురించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సహకారశాఖ అధికారి గురవప్ప పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం మాది: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసర్వేపల్లి ఎమ్మెల్యేగా మూడో సారి భారీ మెజార్టీతో విజయం సాధించిన తర్వాత తొలిసారిగా గ్రామానికి వచ్చిన సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన పాపిరెడ్డిపాళెం గ్రామస్తులు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూతెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి అధికారం చేపట్టి 100 రోజులు పూర్తయింది ఇది ప్రజలకు చాలా మంచి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ 16437 టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు చర్యలు చేపట్టాం. గతంలోనూ 1.80 లక్షలకు పైగా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబు నాయుడిదే నన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సోమిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించబోతున్నామన్నారు. నవంబర్ 9న వెంకటాచలం మండలం చెముడుగుంటలో హైవే పక్కనే ఉన్న శ్రిడ్స్ కళ్యాణ మండపంలో జాబ్ మేళా జరగబోతోంది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకురాబోతోందన్నారు. మరోసారి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్తారని సోమిరెడ్డి అన్నారు.

కావలిలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర–కావలి: కావలిలో తెల్లవారు జామున 5 గంటల నుండి ఇందిరానగర్ బాలకృష్ణరెడ్డి నగర్ తుఫాన్ నగర్ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన కావలి డివిజన్ పోలీసులు ఎస్పీ గారి ఆదేశాలు మేరకు కావాలి డిఎస్పి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో కావలి డివిజన్ లో ఉన్న 88 మంది పోలీస్ సిబ్బంది వారిలో సిఐలు నలుగురు ఎస్సైలు 9 మంది కలిసి ఈ మూడు ఏరియాల్లో ప్రతి ఇల్లు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అనుమానిత వ్యక్తులకు ఇల్లు అద్దెకు ఇవ్వద్దని గంజాయి సారాయి ఇటువంటి మత్తు పదార్థాలను ఎవరు అమ్మకాలు జరపకూడదని జరిపినచో అటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు ఉంటాయని అనుమానంగా ఉన్న 45 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ వాహనాలకు సరైన పత్రాలు చూపించిన యెడల తిరిగి ఇస్తామని లేనిచో కోర్టుకు హాజరు పరుస్తామని డిఎస్పీ శ్రీధర్ గారు తెలియవచ్చారు ఈ కార్డేం సెర్చ్ లో పాల్గొన్న తమ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు

సర్వజన వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలి :కలెక్టర్

(మొదటి పేజి తరువాయి) కాంపోనెంట్ సపరేటర్ యూనిట్ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. 25 లక్షలు విలువైన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ (సెంట్రిఫ్యూజ్) ఎక్విప్మెంట్ ను ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కుఅందజేసిన ఐసిఐసి బ్యాంకు వారిని కలెక్టర్ అభినందించారు. అనంతరంనెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.తొలుత బ్లడ్ బ్యాంకును సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఓపి కౌంటర్ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఓపీ స్లిప్పులను, డేటా ఎంట్రీ ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆర్థోపెడిక్ విభాగాన్ని, ఆర్థోఎడిక్ పురుషుల, మహిళల వార్డులను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిజిహెచ్సూ పరింటెండెంట్ సిద్ధా నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళారాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ బాషా, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈసుధాకర్ గౌడ్, ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు హరీష్, రాంజీ, విజయ్ కుమార్.పలువురు వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

(మొదటి పేజి తరువాయి)చూశానని, ఎక్కడా విశ్రాంతి అన్నది లేకుండా పనిచేశారని . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామపంచాయతీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించారన్నారు. గత ప్రభుత్వం రూ.12 వేల కోట్ల పంచాయతీల నిధులను పక్కదారి పట్టిస్తేమనప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన 1,452 కోట్లను పంచాయతీలకు అందిస్తోందని వివరించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఏనాడు జీతాలు సక్రమంగా ఇచ్చింది లేదని,మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగులకు 1వతేదీనే జీతాలు అందుతున్నాయన్నారు. దీపావలి పండుగ నుంచిఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. చంద్రన్న బీమాను 10 లక్షలకు పెంచారని చెప్పారు. కాబట్టి ప్రజలందరూ మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్ఛార్జి మంగమూరు శ్రీహరిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, మదన్రెడ్డి, నరేంద్ర,యాకసిరి వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు పల్లిలో మనమంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-బిట్రగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందరోజులుపరిపాలన "ఇది మంచిప్రభుత్వం" కార్యక్రమంలోభాగంగాశుక్రవారం కోవూరుపల్లి పంచాయతీలో ఇంటింటికవెళ్లి పాంప్లెట్లు, స్టిక్కర్స్ ఇవ్వటంజరిగింది. పై కార్యక్రమంలో యంపిడిఒ సుబ్బారావు, తెలుగుదేశం మండలం కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ ప్రసున్న, గ్రామ నాయకులు నాటకరాని సీనయ్య, నాటకరాని రంగయ్య, ఇందుపూరి భాస్కర్రెడ్డి, నాటకరాని భాస్కర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర -మనుబోలు: ప్రజలు రక్షణ పోలీస్ శాఖ ధ్యేయమని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండ రాంపురంలో రోడ్డు ప్రమాదాల నివారణ హెల్మెట్ ధరించడం పై బైక్ ర్యాలీ ప్రదర్శన అనంతరంఎస్పీ కృష్ణకాంత్ గారి ఆదేశాల మేరకు కోదండరాంపురం సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆఫ్టాల్ ఒక సెల్ ఫోనుకి బౌచ్ వేసి దానిని పగలకుండా జాగ్రత్తలు పాటిస్తామని. విలువైన జీవితానికి మోటార్ సైకిల్ రైడింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం చాలా ప్రాముఖ్యమని సిఐ రాంబాబు చెప్పిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సి.ఐ.ఎస్.ఐ సిబ్బంది మోటార్ సైకిల్ పై కోదండరాంపురంలో ప్రదర్శన నిర్వహించారు. ఒక్కసారిగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది అంత కోదండరాంపురంలో బైక్ ర్యాలీ నిర్వహించడం అందర్నీ ఆశ్చర్యాన్ని గురి చేసింది. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాసులు. మస్తాన్ లు.మాధవ్ ,రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు.మణ్ణి. పాల్గొన్నారు.

మాపై దాడి చేసి మాపైనే తప్పుడు కేసులా : కొమ్మూరి అంజయ్య

విశాలాంధ్ర -అనంతసాగరం : రాజకీయ కక్షలతో మాపై దాడి చేయడమే కాకుండా మాపై తప్పుడు కేసులు పెట్టించడం అన్యాయమని మంచాల్లపల్లి గ్రామ టీడీపీ నాయకుడు కొమ్మూరి అంజయ్య ఆయన స్వాగ్రామమైన మంచాల్లపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు. అనంతరం స్థానిక మంచాల్లపల్లి లోని నీలం అంజయ్య కొమ్మూరి అంజయ్య గత కొంతకాలం కలిసి పార్టీ కోసం పనిచేసామని అనంతరం ఆయన ప్రత్యేక వర్గంగా ఉండి ఊరిలో అతని పద్ధతులు నచ్చక కొమ్మూరి అంజయ్య స్థానిక టీడీపీ నాయకుడు రాజారెడ్డి అనుచరుణిగా ఉన్నాడని అది చూసి ఊర్వలేక నేను వైసీపీ పార్టీకి చెందిన వాడినని నిందలు వేయడం బాధాకరమని సార్వత్రిక ఎన్నికల సమయంలో టీడీపీ మీటింగ్ సందర్భంగా జనాలను ఒకచోటుకి చేర్చడంలో స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రశ్న జరిగి ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం నేను నావర్గం వైసీపీ పార్టీకి చెందినవరామని చెప్పడం సరికాదని చెప్పారు. కొమ్మూరి అంజయ్య సోదరుని ఇంట్లో బుధవారం రాత్రి ఫంక్షన్ జరుగుతుండడంతో ఇంట్లో మరుగునిరు గురించి నీలం అంజయ్య మనుషులు దౌర్జన్యంగా ఇంటిమీదకు వచ్చి వివాదం సృష్టించారని కొమ్మూరి అంజయ్యకు తెలిసి వివాదం ముదరకుండా పెద్దమనిషిగా రాములవారి గుడి వద్దకు ఇరువురిని పిలిచి 10 మంది పెద్దమనుషుల సమక్షంలో సమస్య పరిష్కారం కొరకు నావంతు ప్రయత్నం చేస్తే నీలం అంజయ్య వారి అనుచరులతో 50 మందితో మీటింగ్ ఏర్పాటుచేసి మా ననుషులను కొట్టాలాని కుట్ర పన్నడం విడ్డురమని తెలిపారు. అనంతరం అది కుదరక 30 మందితో కొమ్మూరి అంజయ్య ఇంటిలో లేనిసమయంలో నా ఇంట్లో దూరి నాఇంటి గేటును కాలితో తన్ని ప్లాన్ ప్రకారంగా వారి ఆడవాళ్ళను నా ఇంట్లో దూరించి మా ఆడవారిపై పడి కొట్టడమే కాకుండా పోలీస్ స్టేషన్ కు ముందుగా వెళ్లి మాపై కేసులు పెట్టడం విడ్డురమని, నా కుమారులు ఇద్దరూ చెన్నై, విజయవాడ కు వేరే పనిమీద వెళ్లి ఉన్నప్పటికీ వారిపై కూడా కేసు కాట్టించడం ఆశ్చర్యం కల్గిస్తుందని వాపోయారు. కొమ్మూరి బుజ్జయ్య మాట్లాడుతూ నీలం అంజయ్య మనుషులు మమ్మలను కొట్టి మాపై కేసులుపెట్టడమే కాకుండా ఊరిలో లేనివారిపై కూడా కేసులు కాటించడం అన్యాయమని విడ్డురమని స్టేషన్లో పోలీసులు మా ఆధార్ కార్డులు అడిగితె తెచ్చి ఇచ్చామని మేము కూడా మాపై దాడి చేసిన వారిపై కేసు కట్టమని స్టేషన్లో తెలిపామని అయితే నీలం అంజయ్య మనుషులు ఇప్పటికి స్టేషన్ లో వారిఆధార్ కార్డులు ఇవ్వలేదని కేసు పూర్వపరాలు పరిశీలించి విచారించి మాకు న్యాయం చేయాలని కొమ్మూరి బుజ్జయ్య కోరారు. అనంతరం స్థానికంగా 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ జెండా నీడలో ఉండి సేవ చేసుకుంటున్నామని మండల ప్రజలకు సుపరిచితులమేనని స్థానిక మంచాల్లపల్లి టిడిపి నాయకుడు సద్దా రాజారెడ్డి అన్నారు.ఇలాంటి తాగాదాలలో బయటివారు తలదూర్చి సమస్యను జటిలం చేయాలనే ఆలోచనలను మొగ్గలోనేతుంచి ఇరువర్గాలను రాజీ కుదుర్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

కావలి రూరల్ స్టేషన్లో ఎస్సై బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కావలి: కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాజీ బాబు గతంలో కావలి వన్ టౌన్ లింగసముద్రం పోలీస్ స్టేషన్లో పనిచేసి బదిలీపై ఈరోజు ఉదయం కావలి డిఎస్పి రూరల్ సిఐ గారి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించి తన వంతు కావాలి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రూరల్ ఏరియాల్లో ఎటువంటి జూదాలను జరగకుండా అదుపు చేస్తానని ప్రజలందరికీ అందుబాటులో ఉండి పోలీస్ సేవలు అందిస్తామని తెలియపరిచారు

అంబేద్కర్ గురుకులంలో పోషణ మాసోత్సవం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సౌజన్య అధ్యక్షతన సెక్టార్ సూపర్వైజర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయుష్ శాఖ అధికారుల సమన్వయంతో ఇంట్లో యోగా కుటుంబంతో యోగా అనే అంశంపై వివరించడం జరిగింది ప్రతి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు యోగా వలన కలిగే ఉపయోగాలను తెలియజేపడం జరుగుతుంది.పై కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి జి ఎన్ ఎం ఉష ఏఎన్ఎం మంగమ్మ ఎం ఎస్ కె ప్రత్యూష అంగన్వాడి కార్యకర్తలు సుప్రజ పద్మ రాజేశ్వరి పెంచలమ్మ అనూష వరలక్ష్మి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బోగోలులో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకట కృష్ణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తెలుగుదేశం 100రోజుల పాలనను వివరిస్తూ బోగోలు మేజరు పంచాయితి అరుంధతివాడ లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసి, పాలనా పగ్గాలు చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా 100రోజులలో జరిగిన పురోగతిని వివరిస్తూ బోగోలు బి2 అరుంధతివాడ విశ్వనాథరావుపేటలలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని బోగోలు మండలకన్వీనర్ మాలేపాటి నాగేశ్వర రావు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారావు, బోగోలు మండల మాజీ ఎంపీటీసి చిలకపాటి వెంకటేశ్వర్లు, అధ్యక్షతన సచివా లయం సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రోజులు పాలనపై అధికారులు వివరించాలి:ఎంపీడీవో

విశాలాంధ్ర -అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి గ్రామంలోని సచివాలయాధికారులు ప్రజలకు వివరించాలని ఎంపీడీవో ఏ మధుసూదన్ రావు పేర్కొన్నారు. అనంతసాగరం మండలంలోని శనివారం నుంచి ప్రతి అధికారి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అంటించి కరపత్రం లో వివరాలను ప్రజలకు తెలపాలన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈనెల 26 వరకు జరుగుతుందని ఆయన తెలిపారు.

కోదండరాంపురంలో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక మనుబోలు కోదండరాంపురం అంగన్వాడికేంద్రం లో శుక్రవారం మనుబోలు సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు రక్తహీనత గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాల్య వివాహాలు గురించి పోస్టికాహారం గురించి కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. సీజన్ వారీగా దొరికే పండ్లను అందించే గుడ్లు, చిక్కీలు, రాగిజావ అందరూ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. యుక్త వయస్సు పిల్లల్లో ప్రతి నెల ఋతుక్రమం జరుగుతుందని, కాబట్టి ఎక్కువ పోస్టికాహారం ఉన్న ఆహారం తీసుకోవాల్సిందిగా కోరడమైనది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆకుకూరలు, కాయగూరలు, గుడ్లు పాలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ రమణమ్మ, రమ్య ,చంద్రశేఖర్, అంగనవాడి కార్యకర్తలు: సుగుణమ్మ, లక్ష్మీ, ఆశా శాంతి ,గర్భవతులు, బాలింతలు ,తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినిలకు మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం మాజీ సర్పంచ్ అ నుమోలు. రాములు వారి తల్లి అయిన అను మోలు ఆదెమ్మ పేరు మీద వలేటివారిపాలెం కేజీబీవీ విద్యార్థినిలకు డ్రెస్సులు ఆట వస్తువులకు రూ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు కేజీబీవీ స్పెషలాఫీసర్.గోవర్ధని తెలియజేశారు టీచింగ్ సిబ్బంది వారిని అభినందించారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి సం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ సం : యు65922కెఎల్2010పిఎల్సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం.11206121811 & 11206124039 1. బొడుగు శ్రీనివాసులు,2. బొడుగు కోటేశ్వరి,3.బొడుగు వెంకటరత్నం	01-మార్చి-2023	20-ఫిబ్రవరి -2023నాటికి రూ.4,65,854/- & రూ.5,10,710/-	17-సెప్టెంబరు -2024

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా-524137, బుచ్చిరెడ్డిపాలెం ఎస్.ఆర్.ఓ పరిధి, కోవూరు మండలం, పాటూరు గ్రామం మరియు జిపి, కామాక్షమ్మ కాలనీ, సర్వే నం.251/5, అసెస్మెంట్ నం.730 లోని ఇల్లు మరియు స్థలం, 576 చదరపు అడుగుల నిర్మితప్రదేశం కలిగియున్న ఆర్సిసి పైకప్పు భవనంతోపాటు 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగిన ఆస్తి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: అన్నాబత్తిన రమణయ్య ఇల్లు, దక్షిణం: చిట్టంశెట్టి మునిరత్నం యొక్క ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 21 సెప్టెంబరు, 2024 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం :మండల పార్టీ అధ్యక్షుడు మాదాల

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోలేని పాలెం గ్రామపంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం అను కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో వంద రోజుల చంద్రబాబు ప్రభుత్వం చేసిన మంచి పనులు గురించి గ్రామ ప్రజలకు వివరించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఉప సర్పంచ్ మారాల చిరంజీవి ఓలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాపూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా శుక్రవారం ఎం వెంకట రాజేష్ బాధ్యతలు చేపట్టారు. గతంలో వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి, బాలాయ పల్లి స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి వున్నారు. విఆర్ నుండి రాపూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

పరిసరాలను పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: బుచ్చి నగరంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, మహిళా పోలీసులు ప్రత్యేక స్వచ్ఛతా ప్రచారం "స్వచ్ఛతా హి సేవ" నిర్వహించ బడింది. ఇందులో భాగంగా 4వరోజు తక్కువ/ప్లాస్టిక్ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసం "నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్" కోసం ప్రచారం ప్రారంభించబడింది. చార్టులు/ప్రదర్శన బోర్డులు ప్రదర్శించబడ్డాయి. నిత్యజీవితంలో ప్లాస్టిక్‌ని నిరంతరం ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు మరియు ఆరోగ్య ప్రమాదాలు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో హైలైట్ చేయబడ్డాయి.అంతేకాక దైనందిన జీవితంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల వాడకం, భోజనానికి ముందు సబ్బును ఉపయోగించడం, వంటగది/గృహ వ్యర్థాలతో ఆర్గానిక్ పిట్‌ను తయారు చేయడం, ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని తొలగించడం మొదలైన వివిధ ఆరోగ్యకరమైన పద్ధతులను పెంపొందించడం గురించి అవగాహన కల్పించారు.

విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర -మర్రిపాడు: తెలుగుదేశం పార్టీ వందరోజుల పాలనను పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించాలని మర్రిపాడు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు మరియు వరద బాధితులకు మంచి జరగాలని కోరుకున్నారు. అదేవిధంగా మంత్రి ఆనం నాయకత్వంలో ఆత్మకూరులో సంక్షేమం,అభివృద్ధి కొత్తపుంతలు తొక్కాలని ప్రత్యేకంగా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని చెప్పారు.తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శాఖమూరి. నారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు యలగాల. వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్జి క్రిష్టపాటి. మధుసూదన్ రెడ్డి,డీలర్స్ అసోసియేషన్ మర్రిపాడు మండల ఉపాధ్యక్షులు తంగెడుపల్లి. శ్రీనివాసులు, సన్నువారిపల్లి తెలుగుదేశం యువనాయకులు గుమ్మా. రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చుండిలో మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: చుండి గ్రామంలో మాలకొండ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి నాయకత్వంలో మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కచ్చితంగా ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం 4000 రూపాయలు పెన్షన్ పెంపు విజయవాడ వరద బాధితులను సకాలంలో ఆదుకోవడం గ్రామ సీమలకు పంచాయతీలకు నిధులు మంజూరు చేయటం, త్వరలో ఉచితగ్యాస్ సిలిండర్లు, ఉచిత బసు సౌకర్యం, అన్న క్యాంటీన్లో అయిదు రూపాయలకే భోజనం కూటమి ప్రభుత్వం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి సాంబయ్య సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరును ప్రైవేటు కంపెనీలకు అప్పగించొద్దు: సిఐటియు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: డ్రైవింగ్ టెస్ట్ వాహనాల ఫిట్నెస్ టెస్ట్ ను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెన్సార్ ఫిట్నెస్ ట్రాక్కులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు యాక్ట్ సవరణ చట్టంలో భాగంగా వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సు టెస్టింగ్ చేసే ట్రాకులను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే ప్రక్రియను రద్దు చేయాలి అన్నారు. జిల్లా అంతటికీ ఒకే ట్రాక్ ఏర్పాటు చేయడంవల్ల జిల్లావ్యాప్తంగావచ్చే వందలాది వాహనాలు ఫిట్నెస్ లుకాక రోజులు తరబడి అక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు పైగా కొత్తగా తెచ్చిన నిబంధనల వలన ఏ ఒక్క వాహనము ఒకేసారి ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోలేరు దీనివలన రోజు ఆటో నడిపితే కానీ పూట గడవని ఆటో డ్రైవరు, సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లే లారీలు,భారీ వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసంరోజులతరబడివాహనాలునిలపాల్సివస్తుందిదీనివలన వాహనయజమానులు డ్రైవర్లు ఆర్థికఇబ్బందులుఎదుర్కోవాల్సి వస్తుంది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాహనాల రిజిస్ట్రేషన్లు మరియు ఫిట్నెస్ సర్టిఫికెట్ల మంజూరును ప్రైవేటు కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ దామోదర్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఆటో యూనియన్ నగర కార్యదర్శి పి మురళి లారీ సప్లయర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అంకయ్య, చెంచులు,టాక్సీ యూనియన్ నాయకులు ఖాజా మైనుద్దీన్, మాల కొండయ్య బాక్స్ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులుకొండ స్వామి నాయుడు, షేక్ ఖదీర్ ఆటో యూనియన్ నాయకులు నివాస్, కాలేషా, రాజా పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మెరిసేలా స్వచ్ఛత హీ సేవ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగర పంచాయితీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా 4వరోజు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది కాలువలు శుభ్ర పరచడం,సైడ్ డ్రైన్స్ లో పూడికలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు.ఇంటి పరిసరాల్లో చెత్త లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అప్పుడే ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించగల మన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్పీని కలిసిన బిజెపి నేతలు

విశాలాంధ్ర-కావలి: భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ నేతలు నూతనంగా కావలి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి. శ్రీధర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించడం జరిగింది. కావలి పట్టణంలోని వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, వాయుగండ్ల సుధీర్, ఒజ్జల సురేష్, సుధాకర్, మునునూరు జడ్పీహెచ్ఎస్ విద్యా కమిటీ చైర్మన్ జలదంకి వెంకటయ్య, మట్ట మల్లికార్జున, దేవండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ వితరణ

విశాలాంధ్ర-కావలి: శుక్రవారం సంయుక్త సేవా సంస్థ సభ్యులు నేలపాటి.వెంకట రమేష్ సహకారంతో వారి తల్లి నేలపాటి. విజయమ్మ జ్ఞాపకా ర్థంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర గుంటూరు నగరంలోని యాచకులకు,నిరు పేదలకు 100 భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్,వాటర్ ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత నేలపాటి.వెంకట రమేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. వెంకట రమేష్ విజయవాడ వరద బాధితులకు సంస్థ ద్వారా అండగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా వారి తల్లి గారైన కీ శే నేలపాటి.విజయమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. గుంటూరు నగరంలో తమ యొక్క సంస్థ ద్వారా యాచకులకు, పేదలకు సేవలందించడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.

పట్టణ ఎస్సైగా సాంబయ్య బాధ్యత స్వీకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్‌గా సాంబయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛం అందించి బాధ్యతలు స్వీకరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత ఈ సేవ

విశాలాంధ్ర-వివలూరు: శుక్రవారం నాడు టిడిపి కార్యకర్తలు స్వచ్ఛత సేవ కి కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్యఅతిథిగా సీనియర్ టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హాస్పిటల్లోనే పిచ్చి మొక్కలను తొలగించారు అనంతరం ను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జడ్పీ హైస్కూల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-రాపూరు : ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నెల్లూరు జిల్లా మాదిగ తరుపున వారితో కలిసి రాపూరు మండల స్థానికులు రాపూరు, సైదాపురం, కలువాయి ఎంఆర్ పి ఎస్ ఇంచార్జీ చింత గుంట అంకయ్య జిల్లా నాయకులతో కలిసి శాలువాలతో పుష్పగుచ్ఛం అందజేసి గత 30 సంవత్స రాల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితంగా ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు షెడ్యూల్ కులాల రిజ ర్వేషన్ విషయంపై న్యాయమైన తీర్పు ఇవ్వడం విధితమే అలుపెరగని పోరాటం నడిపించినటువంటి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని చింత గుంట అంకయ్య తెలియజేసారు.

ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికకు కురుగొండ్ల రాక

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగే ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమానికి శనివారం ఉదయం పది గంటలకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొం టారని ఎంపిడివో గోవర్ధన్ తెలిపారు.

అభివృద్ధికి పెద్దపీట వేద్దాం: ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక నియోజకవర్గం పట్టణ అభివృద్ధి ప్రధానమైన అంశమని ముందు అభివృద్ధికి పెద్ద పీట వేద్దామని ఆ తరువాతే రాజకీయాలు చేద్దామని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో లో అసంపూర్తిగా ఉన్న ట్యాంక్ బండ్ నిర్మాణాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ ఎన్నో వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయటం మానేసి ఎవరికి తోచినట్టు వాళ్ళు చేసుకున్నారని గత పాలకుల దారిలో కాకుండా ట్రాక్ మార్చి సంపూర్ణ అభివృద్ధి జరిగే విధంగా ముందుకు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వైసిపి వారు కూడా ఇందుకు సహకరించాలని ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేసుకుందాం మిగిలిన సమయం అంతా అభివృద్ధి కోసం పాటుపడదాం అంటూ స్పష్టం చేశారు. ఉదయగిరి ఆనకట్ట సుందరీకరణ కోసం నిధులు మంజూరు అయ్యాయని డ్రైనేజీ నీళ్లు ఆనకట్టలో కలవకుండా బయటికి వెళ్లే విధంగా అధికారులు డిజైన్ చేసి రూపొందించాలనిఆయన సూచించారు. పట్టణ ప్రజలకు వాకింగ్ ట్రాక్, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుటంతో పాటు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం, అలాగే అన్న ఎన్టీఆర్ విగ్రహంఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యుత్ దీపాలు కూర్చోవడానికి వసతి అలాగే దగ్గరలో ఉన్న కృష్ణ మందిరం సుందరీకరణ కూడా ప్రధానాంశంగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ ఉదయగిరి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేసుకుంటే ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు ఉంటాయని 365 దేవాలయాలు ఉన్నట్లు చరిత్ర చెబుతున్నప్పటికీ ఈ ప్రాంత నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం వల్లే ఉదయగిరి అభివృద్ధికి నోచుకోలేక పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీల సీనియర్ నాయకులు ఏకతాటిపై నిలిచి మీ మీ ప్రాంతాల అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో గ్రామాలలో విద్యుత్ దీపాలు కానీ, రోడ్లు కానీ సరిగా లేవని తమ దృష్టికి వస్తుందని అన్ని సమస్యలు పరిష్కరించి ఉదయగిరి నియోజకవర్గాన్ని ముందుకు నడపడమే తన ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పి చంచల బాబు యాదవ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రియాజ్, ఇరిగేషన్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అనుమతులు లేకుండా కాటా నిర్వహణ-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు మండలం అక్కం పేట గ్రామంలో పంచాయతీ అనుమతులు లేకుండా కాటాను నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కాట నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తుంది, కాటా నిర్వహణకు పంచాయతీ అనుమతులతో పాటు నిబంధనలు తీసుకోవాల్సి ఉండగా నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా కాటా నిర్వహిస్తు న్నారని ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా పంచాయతీరాజ్ రోడ్డును కలుపుతూ గులక రోడ్డు వేసారని విమర్శలు వస్తున్నాయి. కాటా నిర్వహణ తమ స్థలంతో పాటు రోడ్డుకు గ్రావెల్ మట్టి కలపడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇదేచ్ఛగా కాటా నిర్వహిస్తున్న పాట యజమానులపై అధికారులు ఎందుకు అలసత్వం చూపిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కాటా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అపోలో హాస్పిటల్‌లో అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వైద్య సేవల రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న అపోలో హాస్పిటల్స్, అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ల ఏర్పాటులో ముందుకు సాగుతుంది. అన్నీ అపోలో హాస్పిటల్స్‌లో వ్యాక్సినేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. తాజాగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఫైజర్ సంస్థ సహకారంతో వ్యాక్సినేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. సంస్థ ప్రతినిధులతో కలిసి అపోలో వైద్యులు శుక్రవారం ఈ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అపోలో వైద్యులు డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ బింధు మీనన్, డాక్టర్ ఏకే చక్రవర్తి, డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూమోకాకల్, ఇన్ ఫ్లూ ఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్, హెపటైటిస్ ,హెపటైటిస్‌తో పాటూ టీకా ద్వారా నివారించ గల అన్నీ వ్యాధులకు ఇక్కడ వ్యాక్సినేషన్ లు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా దీర్ఘ కాలిక ఊపిరి తిత్తుల వ్యాధి, డయాబెటిస్, క్రానిక్ హార్ట్ డిసీజ్, క్రానిక్ కిడ్నీ డిసీజ్,క్యాన్సర్ తదితర ఇమ్యునో కాంప్రమైజ్డ్‌పరిస్థితులు ఉన్న వ్యక్తులలో ముందస్తు వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు తెలియజేశారు. అపోలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ కు వచ్చే రోగులకు సమగ్రమైన, నాణ్యమైన సంరక్షణ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. జీవితకాల వ్యాక్సినేషన్ అనేది వృద్ధుల జీవిత ప్రమాణాన్ని గణనీయంగా పెంచుతుందని, అందులో పెద్ద వారు వ్యాక్సినేషన్ తీసుకోవడానికి వివిధ పద్ధతుల్లో ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ ఏ.దినేష్ రెడ్డి, డాక్టర్ ఎంసిఎస్‌రెడ్డి, ఫైజర్‌సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా: ఇంటూరి

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమమం మండల పరిధిలోని కరేడు పంచాయతీ కొత్త పల్లెపాలెంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు నూతన ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత చేసిన అభివృద్ధి కార్యక్రమాల పై వివరించారు. అనంతరం విజయవాడలో వరద బాధితులకు ఉలవపాడు జూనియర్ కాలేజ్ విద్యార్థులు వసూలు చేసిన చెక్‌ను శాసన సభ్యులుకు అందచేశారు. అదేవిధంగా బద్దిపూడి కి చెందిన బ్రహ్మారెడ్డి యాభై వేల రూపాయల చెక్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వాన్ని వైసీపీ లా స్వలాభం కోసం కాకుండా పేదల కోసం పనిచేస్తుందని ఉన్నారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ లావణ్య పశు సంవర్ధకశాఖ ఏడి గొట్టిపాటి సురేష్ నాయుడు, డాక్టర్ నజ్మ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ సచివాలయం-2 కార్యదర్శి సద్దాం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు సుంకర చెంచు రామిరెడ్డి, మాచిరాజు రాంబాబు, హర్షవర్ధన్ రెడ్డి, పోలుబోయిన శ్రీను, పోలి రెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శుక్రవారం సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. ఆయన వెంట స్థానిక నాయకులు పలువురు ఉన్నారు.

రేవూరులో మండల స్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-అనంతసాగరం: అనంతసాగరం మండలం రేవూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ శుక్రవారం ప్రారంభమైనట్లు పిడి గౌరీ రెడ్డి పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్ల రెడ్డి ప్రారంభించారు. మండలంలోని ఉన్నత, ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు వాలీబాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, షాట్ పుట్ క్రీడలు జరిగాయి. శనివారం కూడా స్కూల్ గేమ్స్ పోటీలు జరుగుతాయని పిడి గౌరీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు, పిఈటిలు ఎం శ్రీనివాసులు, రమేష్, మీరావలి, నాగమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆగని వైసిపి నాయకుల వేధింపులు

విశాలాంధ్ర-కొండాపురం:ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం నేకునాంపేట పంచాయతీలోని నేకునాంపేట, తూర్పు పాలెం గ్రామాలలోని ఎస్సీ కాలనీలోని ప్రజలను గత ఐదు సంవత్సరములు వేధించి, వెంటాడి పోలీస్ స్టేషన్లో వేసి కొట్టించి, తిట్టించిన వైసీపీ నాయకులు ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన గత పోకడల మాదిరి వేధించడం మొదలుపెట్టారు, దానికి కొండాపురం పోలీస్ స్టేషన్ ను అడ్డాగా మార్చుకున్నారు, గత నెలలో జరిగిన %వీజ% ఎన్నికలలో టిడిపి సానుభూతిపరులైన నేకునాంపేట అరుంధతి వాడకు చెందిన నలగట్ల పావని, నల్లగట్ల నాగేంద్రమ్మను ఛైర్మన్గా ఎన్నుకోవడం జరిగినది, గతంలో వీళ్లను వీళ్ళ భర్తలను కేసుల్లో ఇరికించి గ్రామంలో లేకుండా చేస్తే మరలా వచ్చి వీళ్ళు ఛైర్మన్లుగా ఎన్నికగావడం జీర్ణించుకోలేని గత నాయకులు మేడం బలరామిరెడ్డి, బొడ్డు మాధవరెడ్డి జార్జి అనే అతనిని అడ్డుపెట్టుకొని గతంలో ఎవరైతే నల్లగట్ల రుక్మిణమ్మ చేత వీళ్ళ మీద కేసులు పెట్టించారో, మరల ఆమెనే ప్రయోగించి వీరిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు, వీరికి ప్రభుత్వం, అధికారులు అండగా నిలబడాలని ప్రార్థించు చున్నారు.

ఆర్టీవో కార్యాలయం వద్ద

ఆటో వర్కర్స్ యూనియన్ ధర్నా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, ఆటో వర్కర్స్ యూనియన్ గుడ్లూరు ఉలవపాడు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కందుకూరు ఆర్టీవో కార్యాలయం దగ్గర సిఐటియు ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో నెల్లూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే సురేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ యాక్ట్ సవరణ చట్టం తీసుకువచ్చింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుంది. ఇది అమలు జరిగినట్లయితే ఆటో కార్మికులందరూ కూడా ఫాలో అవుతారని జిల్లా కార్యదర్శి కే సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ టెస్ట్ , వాహనాల ఫిట్నెస్ టెస్టులను కందుకూరు ఆర్టీవో కార్యాలయంలోనే చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని, ఫిట్నెస్ టెస్టులను వెంటనే నిలుపుదల చేయాలని జిల్లా కార్యదర్శి కే సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు జి వి కుమార్ ఎస్ ఏ గౌస్, గుడ్లూరు మండల సిఐటియు కార్యదర్శి కొట్టె వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

నేడు చెన్నూరు లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చెన్నూరు పంచాయతీలో శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పర్యటించ నున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసి, పాలనాపగ్గాలు చేపట్టి 100 రోజులు అయిన సందర్భంగా దగదర్తి మండలం చెన్నూరు పంచాయతీలో శనివారం మధ్యాహ్నం 3గంటలకు 100 రోజులలో జరిగిన పురోగతిని వివరిస్తూ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, అభివృద్ధిని వివరించనున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.